క్లుప్తంగా

విద్యార్థికి అభినందన



నిజామాబాద్అర్బన్: మోపాల్ మండలం ధర్మారం గ్రామానికి చెందిన మామిడి సాహితి ఇంటర్ సెకండియర్‌లో ఉత్తమ మార్కులు సాధించడంతో గ్రామస్తులు అభినందించారు. సాహితి హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిబా పులే జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివింది. ఎంపీసీలో 989/1000 మార్కులు సాధించింది. దీంతో గ్రామస్తులు అభినందించారు.

శ్రీచైతన్య పాఠశాలలో..



నిజామాబాద్ రూరల్: నగరంలోని శ్రీ చైతన్య పాఠశాలలో జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం మంగళవారం అభినందించింది. కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మన్ విద్యా శ్రీధర్, ఏజీఎం సతీశ్‌రెడ్డి, కోఆర్డినేటర్ మహిపాల్ రెడ్డి, హై స్కూల్ డీన్ సుంకరి రాజ్ కుమార్, హెచ్‌ఎం సీహెచ్ లత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ఖలీల్‌వాడి: ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ట్రాఫిక్ సీఐ ప్రసాద్ వాహనదారులను హెచ్చరించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మాలపల్లి, గాంధీ చౌక్, బోధన్, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు, టీజీఎస్పీ ఫోర్స్, లా అండ్ ఆర్డర్, ఆర్టీవో సిబ్బందితో కలిసి హెల్మెట్లు ధరించని వాహనదారులపై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టారు. హెల్మెట్ ధరించని 414 మందిపై కేసు నమోదు చేశారు. అలాగే సౌండ్ పొల్యూషన్ 5, త్రిబుల్ రైడింగ్ 7, మైనర్ డ్రైవింగ్ 12, బ్లాక్ ఫిల్మ్ 2, సెల్ ఫోన్ డ్రైవ్ 3 కేసులు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

పార్ట్‌టైం అధ్యాపకుల సమ్మె

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీలో పని చేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం విధులు బహిష్కరించి సమ్మె బాట పట్టారు. రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో విధులు నిర్వహిస్తున్న పార్ట్‌టైం అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులు పరిశీలనలు చేయాలి

నిజామాబాద్ రూరల్: విద్యార్థి దశలోనే పరిశీలనలు చేయాలని జిల్లా డైట్ కళాశాల ప్రిన్సిపాల్ టి శ్రీనివాస్ అన్నారు. రూరల్ మండలం జెడ్పీహెచ్‌ఎస్ మల్లారం పాఠశాల వార్షికోత్సవానికి ఆయన హాజరై మాట్లాడారు. అభివృద్ధి కోసం పాటుపడుతున్న ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులు, తెలుగు ఉపాధ్యాయులు గంట్యాల ప్రసాద్, చిల్క అరుంధతి రూపొందించిన మా ఊరు జానపదం పుస్తకాన్ని డీఈవో అశోక్ ఆవిష్కరించారు. రూరల్ ఎంఈఓ సేవ్లా నాయక్, హెచ్‌ఎం రామ్మోహన్‌రావు, భూమాగౌడ్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలో విద్యార్థుల చేరిక

మోపాల్: మండలంలోని ముదక్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా పది మంది విద్యార్థులు చేరినట్లు హెచ్‌ఎం దేవిక మంగళవారం తెలిపారు. గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రభుత్వం పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులు, సౌకర్యాల గురించి తల్లిదండ్రులకు వివరిస్తున్నామని పేర్కొన్నారు. గతేడాది కంటే ఈసారి విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భారతి, జ్యోత్స్న, పుష్ప, ప్రేమ్‌లాల్, వీడీసీ సభ్యులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడాలి

సిరికొండ: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ప్రిన్సిపాల్ గడ్డం రాజేశ్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని పీఎంశ్రీ ప్రభుత్వ ఆదర్శ పాఠశాల/కళాశాలలో ధరిత్రి దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. వాతావరణ మార్పులు, ప్లాస్టిక్ భూతం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘన్‌పూర్‌లో బడిబాట

డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్‌లో మంగళవారం ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఆనంద్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. 5వ తరగతి ఉత్తీర్ణులైన పిల్లలను తమ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను ఉపాధ్యాయులు కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి రవి, నారాయణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్‌పై ఫిర్యాదు

నిజామాబాద్ రూరల్: మండలంలోని ఆకుల కొండూరులో ఉన్న అంగన్‌వాడీ టీచర్ సరిగా విధులు నిర్వహించడం లేదంటూ గ్రామ మాజీ సర్పంచ్ అశోక్‌కుమార్ సంబంధిత అధికారులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

- సత్తాచాటిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు
- అభినందించిన అధ్యాపకులు



నజ్మీన్, బైపీసీ (950) | ప్రవంతి, ఎంపీసీ (862) | మౌలాలి సీఈసీ (769 | నిత్యశ్రీ, ఎంఈసీ (682)

డిచ్‌పల్లి: ఇంటర్ ఫలితాల్లో రూరల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు సత్తాచాటారు. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలను అధికారులు మంగళవారం విడుదల చేశారు. డిచ్‌పల్లి మోడల్ స్కూల్/కాలేజీలో విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటినట్లు ప్రిన్సిపాల్ దశరథ్ తెలిపారు. బైపీసీ సెకండియర్‌లో ఎండీ నజ్మీన్ 950, ఎంపీసీలో ఎల్ ప్రవంతి 862, సీఈసీలో షేక్ మౌలాలి 769, ఎంఈసీలో పుప్పగోని నిత్యశ్రీ 682 మార్కులు సాధించారు.

ధర్పల్లి 'మోడల్' విద్యార్థుల ప్రతిభ



సంజన బైపీసీ(983) | నవీన్ సీఈసీ(881) | శివాని ఎంపీసీ(958)

ధర్పల్లి: ధర్పల్లి మోడల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చాటారు. ఈ సంజన బైపీసీ సెకండియర్‌లో 983, సీఈసీలో ఎం నవీన్ 881, ఎంపీసీలో ఎల్ శివాని 958 మార్కులు సాధించారు. ఎంపీసీ ఫస్టియర్‌లో మనస్విని 455/470, బైపీసీలో పి నవదీప్ 383/440 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల అధ్యాపకులు అభినందించారు.

కేజీబీవీలో 95 శాతం ఉత్తీర్ణత

డిచ్‌పల్లి: మండలంలోని కేజీబీవీ విద్యార్థినులు ఇంటర్‌లో 95 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ సవిత తెలిపారు. ఎంపీసీ సెకండియర్‌లో ఎ నందిని 986, బి అక్షయ 978, బైపీసీలో కె అర్థిక 983, కె సిరివల్లి 943 మార్కులు సాధించారు. ఎంపీసీ ఫస్టియర్‌లో టి రక్షిత 449/470, ఎన్నోల్ల అశ్విక 445 మార్కులు సాధించారు.



ఎ నందిని, ఎంపీసీ (986) | బి అక్షయ ఎంపీసీ (978 | కె అర్థిక బైపీసీ (983) | కె సిరివల్లి బైపీసీ (943) | టి రక్షిత ఎంపీసీ (449) | అశ్విక ఎంపీసీ (445)

ఆదర్శ కళాశాలలో తగ్గిన ఉత్తీర్ణత



సిరికొండ కామధేను కళాశాలలో విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు

సిరికొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ కళాశాలలో ఇంటర్ ఫలితాల్లో ఉత్తీర్ణత తగ్గింది. ఇంటర్ సెకండియర్‌లో ఎంపీసీలో గంగాభవాని 914, బైపీసీలో హరిప్రసన్న 915, సీఈసీలో అంజలి 920, నితిన్ 910 మార్కులు సాధించారు. సిరికొండ కామధేను జూనియర్ కళాశాలలో 61 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీ సెకండియర్‌లో అక్షయ 974, సవీణ 967 మార్కులు సాధించారు. ఫలితాల్లో మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థులను కళాశాలలో అధ్యాపకులు సన్మానించి అభినందించారు.



నితిన్, సీఈసీ(910) | అంజలి, సీఈసీ(920) | గంగాభవాని ఎంపీసీ(914) | హరిప్రసన్న, బైపీసీ(915)

'కంజర్' విద్యార్థులు..



ఎన్ పుష్ప ఎంపీసీ (987) | కె నిరంజన బైపీసీ (984)

మోపాల్: మండలంలోని కంజర్‌లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల విద్యార్థులు ఇంటర్‌లో సత్తాచాటారు. సెకండియర్‌లో 90శాతం, ఫస్టియర్‌లో 88.2శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ విజయలలిత తెలిపారు. ఎన్ పుష్ప ఎంపీసీ సెకండియర్‌లో 987, డి లహరి 986, బైపీపీలో కె నిరంజన 984, శ్రీన 948, కె నళిని ఎంపీసీ ఫస్టియర్‌లో 470, డి కృషిత 470, డి హస్నియా 458, కె ప్రసన్న తేజశ్రీ 458, బైపీసీలో సీహెచ్ శ్రీజ 429, బి జీవిత 421, డి ప్రణవి 421 మార్కులు సాధించారు.

సత్తా చాటిన మోడల్ విద్యార్థులు

జక్రాన్‌పల్లి: ఇంటర్ ఫలితాల్లో జక్రాన్‌పల్లి మండలంలోని మోడల్ కళాశాల విద్యార్థులు సత్తాచాటారు. ఎంపీసీ సెకండియర్‌లో సీహెచ్ గంగోత్రి 965, రుచిత్ సాయి 949, రాఘవి 947, శ్రీవల్లి 946, బైపీసీలో జె అను 982, తేజస్విని 968, భూక్య రోషిత 956, సాయిలక్ష్మి 951 మార్కులు సాధించారు. ఎంపీసీ ఫస్టియర్‌లో అభినయ 427, బైపీసీలో భాను 398, సీఈసీలో లక్ష్మీ ప్రసన్న 443 మార్కులు సాధించారు. హైదరాబాద్‌లో విద్యనభ్యసిస్తున్న మనోహరాబాద్ విద్యార్థిని అల్లూరి వెన్నెల ఎంపీసీ ఫస్టియర్‌లో 464 మార్కులు సాధించి సత్తా చాటింది.



రుచిత్ సాయి ఎంపీసీ (949) | అను బైపీసీ (982) | తేజస్విని బైపీసీ (968) | భూక్య రోహిత బైపీసీ (956) | వెన్నెల ఎంపీసీ ఫస్టియర్(464)

యువవికాసం దరఖాస్తుల పరిశీలన

నిజామాబాద్ సిటీ: రాజీవ్ యువ వికాసం పథకం కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తుల పరిశీలనను ఈనెల 24, 25, 26వ తేదీల్లో నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ మంగళవారం పేర్కొన్నారు. ఈ నెల 24న ఎస్సీ కార్పొరేషన్, దివ్యాంగుల కార్పొరేషన్, 25న బీసీ కార్పొరేషన్, ఎంబీసీ కార్పొరేషన్, ఈబీసీ కార్పొరేషన్, బీసీ ఫెడరేషన్, 26న మైనార్టీ కార్పొరేషన్‌తో సం క్రిష్టియన్ కార్పొరేషన్‌కు లబ్ధిదారులు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించనున్నట్లు తెలిపారు. ఆయా తేదీల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో లబ్ధిదారుల సర్టిఫికెట్ల పరిశీలనను ఆయా కార్పొరేషన్ల అధికారులు, బ్యాంక్ అధికారులు నేరుగా నిర్వహిస్తారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ, క్రిస్టియన్ మైనారిటీ, దివ్యాంగుల లోన్లకు సంబంధించిన దరఖాస్తుదారులు తమ సర్టిఫికెట్లు ఒరిజినల్‌తో హాజరు కావాలని కోరారు. ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, ఇన్‌కం సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రం, శిక్షణ, సదరం సర్టిఫికెట్లు తీసుకు రావాలన్నారు.

ఇండోర్ విద్యుత్ ఉపకేంద్రాల పరిశీలన

సుభాష్‌నగర్: జిల్లా కేంద్రంలో మొదటిసారిగా ఇండోర్ విద్యుత్ ఉపకేంద్రం మంజూరైన నేపథ్యంలో ఆ పనులు చేపట్టడానికి హైదరాబాద్‌లోని ఇండోర్ విద్యుత్ ఉప కేంద్రాలను జిల్లా ఇంజినీర్లు మంగళవారం పరిశీలించారు. నిజామాబాద్ నుంచి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె స్వామి, కన్‌స్ట్రక్షన్ ఏడీఈ తోట రాజశేఖర్, ఏఈ పి వినోద్, కాంట్రాక్టర్ వెంకట్ రెడ్డి పరిశీలించారు. మొదటిసారి నిజామాబాద్ పట్టణంలో ఇండోర్ విద్యుత్ ఉపకేంద్రం పులాంగ్‌లోని రైతు బజార్‌లో ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.



ఇండోర్ ఉప కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

విద్యార్థులది కల్తీ లేని కవిత్వం



విద్యార్థులతో ఉపాధ్యాయులు

నిజామాబాద్ రూరల్: అడవులలో స్వచ్ఛమైన ప్రాణవాయువు దొరికినట్టే విద్యార్థుల కవి సమ్మేళనంలో కల్తీ లేని కవిత్వం దొరికిందని, ఇది స్వచ్ఛమైన, విలువైన కవిత్వమని ప్రముఖ కవి, ఇసిత్రం ఫేమ్ పంచరెడ్డి లక్ష్మణ్ అన్నారు. సారంగపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థి కవి సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సమ్మేళనంలో 33 మంది విద్యార్థులు ముచ్చటైన కవిత్వంతో అలరించారని అభినందించారు. ఎంఈవో సేవుల మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో సృజనాత్మక కార్యక్రమాలు చాలా ఉంటాయని ప్రత్యక్షంగా చూస్తున్న సారంగాపూర్ గ్రామస్తులు తమ ఊర్లోని పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. హెచ్‌ఎం సల్ల సత్యనారాయణ, కవి ఘనపురం దేవేందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

భగవాన్ నామస్మరణతోనే ముక్తి

నిజామాబాద్ రూరల్: భగవంతుడిని ప్రసన్నం చేసుకోవడానికి నామ స్మరణకు మించిన మంత్రం లేదని ప్రముఖ ధార్మికవేత్త నాలం మధుమతి అన్నారు. మంగళవారం సీతారాంనగర్ కాలనీలో శ్రీ రామదాసు భజన మండలి ఆధ్వర్యంలో సామూహిక భజన కార్యక్రమం నిర్వహించారు. భజన ప్రాముఖ్యతను మధుమతి వివరించారు. కార్యక్రమంలో సుమన్ హర్గే, కల్పన, వీణ గంగోని, సునంద, పద్మ, వైరాగర్ మందాకిని, దీప, సురేఖ, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా స్వామివారి కల్యాణం

నిజామాబాద్‌రూరల్: నగరంలోని జెండా బాలాజీ ఆలయంలో శ్రావణ నక్షత్రం సందర్భంగా స్వామివారి కల్యాణం మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పురోహితుడు వి నాగరాజు, శ్రీరామ్ రవీందర్, టి ప్రశాంత్ కుమార్, ఎస్ ఆంజనేయులు, జాలిగం గోపాల్, భక్తులు పాల్గొన్నారు.

న్యాయవాదులకు హెల్త్ కార్డులు ఇవ్వాలి

ఖలీల్‌వాడి: న్యాయవాదులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని, కార్పస్ ఫండ్‌ను రూ.500 కోట్లకు పెంచాలని ఆలిండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర నాయకుడు, సీనియర్ న్యాయవాది వి సంఘం డిమాండ్ చేశారు. మంగళవారం కోర్టు ప్రాంగణంలో కరపత్రం, అడ్వకేట్ డ్రాఫ్ట్ అమెండ్మెంట్ బిల్ 2025 బ్రోచర్లను ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డ్రాఫ్ట్ అడ్వకేట్ అమెండ్మెంట్ బిల్లులో సవరణలు చేయాలని, బిల్లు న్యాయవాదులకి నష్టదాయకంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు పరుచూరి శ్రీధర్, యూనిస్ ఖాన్, నరేందర్ రెడ్డి, కేశవ రావు, రవిబాబు, ఖలీద్, జనైథ్ అలీ, గగన్ అన్వేష్, జి రమేశ్, సుదర్శన్ నాయక్, న్యాయవాదులు పాల్గొన్నారు.

యూనిఫామ్స్ క్లాత్ పంపిణీ

డిచ్‌పల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 1 నుంచి 10వ తరగతి విద్యార్థులకు అందించే స్కూల్ యూనిఫామ్స్ క్లాత్‌ను మంగళవారం డిచ్‌పల్లి మండల విద్యావనరుల కేంద్రం వద్ద మండల ప్రత్యేకాధికారి యోహాన్, ఎంపీడీవో నివేదిత, ఎంపీవో శ్రీనివాస్ గౌడ్ ఐకేపీ స్వయం సహాయక సంఘాల మహిళలకు పంపిణీ చేశారు. నిర్ణీత కాలంలో యూనిఫామ్స్ కుట్టి అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం రజిత, సీసీలు, సీఏలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

లెనిన్ ఆశయాలను కొనసాగించాలి




నిజామాబాద్ సిటీ: రష్యన్ విప్లవకారుడు లెనిన్ కార్మిక వర్గానికి శ్వాస వంటి వారని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ నాయకులు అన్నారు. మార్క్సిస్టు మహా ఉపాధ్యాయుడు లెనిన్ జయంతిని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం కోటగల్లిలో ఉన్న కార్యాలయంలో లెనిన్ చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు వనమాల కృష్ణ, కార్యక్రమంలో నాయకులు ముష్క సుధాకర్, నరేందర్, వెంకన్న, డి రాజేశ్వర్, డి కిషన్, బి మురళి, ఎం సాయిబాబా, జలంధర్, గంగాధర్, రమేశ్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఐఎంఎల్ ఆవిర్భావ దినోత్సవం



సిరికొండ: మండలంలోని గడ్కోల్‌లో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను, లెనిన్ జయంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను నాయకులు ఆవిష్కరించారు. నాయకులు కారల్‌మార్క్స్, నిమ్మల భూమేశ్, చిన్న గంగాధర్, నర్సాగౌడ్, గులాం హుస్సేన్, పెద్ద రాజాగౌడ్, నర్సయ్య, ఎల్లయ్య, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందించాలి



నిజామాబాద్ నాగారం: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులకు ప్రతిరోజూ పోషకాహారం అందించాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి రసూల్ బీ అన్నారు. జిల్లా కేంద్రంలోని చంద్రశేఖర్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పోషణమాసం కార్యక్రమాన్ని నిర్వహించి రసూల్ బీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పిల్లలకు అక్షరాభ్యాసం, గర్భిణులకు సీమంతం కార్యక్రమాలు నిర్వహించారు. సీడీపీవో సౌందర్య, కమిషన్ సభ్యురాలు సుధాలక్ష్మి, డాక్టర్ శ్రీకర, అంగన్‌వాడీ టీచర్ స్వర్ణలత, గర్భిణులు, చిన్నారులు పాల్గొన్నారు. అలాగే కసాబ్‌గల్లీ సెంటర్ పోషణమాసాన్ని ఘనంగా నిర్వహించారు. సూపర్‌వైజర్ స్వర్ణలత, అంగన్‌వాడీ టీచర్ సాందీపని పాల్గొన్నారు

చిన్నారులకు అన్నప్రాసన

డిచ్‌పల్లి: పోషణపక్షం కార్యక్రమంలో భాగంగా మంగళవారం డిచ్‌పల్లి మండలపరిషత్ కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి యోహాన్, ఇన్‌చార్జి ఎంపీడీవో నివేదిత, ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్, సీడీపీవో జ్యోతి, సందీప్ రెడ్డి, బుజ్జి, మమత, శోభ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలి

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



ఎమ్మార్సీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్, డీఈవో అశోక్

సుభాష్‌నగర్ : ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడు, తల్లిదండ్రులపై ఉందని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. నగరంలోని గౌతంనగర్‌లో రూ.40.70లక్షల వ్యయంతో నిర్మించనున్న నిజామాబాద్ నార్త్ మండల వనరుల కేంద్ర భవనానికి డీఈవో అశోక్‌తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో రాబోయే విద్యాసంవత్సరానికి విద్యార్థుల సంఖ్య పెరిగేలా తల్లిదండ్రుల్లో అవగాహన తీసుకురావాలని పేర్కొన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఫలితాలు వచ్చినప్పుడే తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం, నమ్మకం పెరుగుతుందన్నారు. భవన నిర్మాణ పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. డీఈవో అశోక్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్నిరకాల సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ విద్యాసంవత్సరానికి విద్యార్థుల సంఖ్య పెంచేలా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకట నారాయణ, ఏఈ ఉదయ్‌కిరణ్, నాయకులు మాయవర్ సాయిరాం, రంజిత్, సంతోష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్థిక సంక్షోభం ఉన్నా పథకాల అమలు

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



నల్లవెల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

ఇందల్వాయి : రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం తమదని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. ఇందల్వాయి మండలంలోని ఇందల్వాయి, దేవి తండా, రూప్లనాయక్ తండా, గన్నారం, సిర్నాపల్లి, నల్లవెల్లి, గౌరారం గ్రామాల్లో సీసీ రోడ్లు, పంచాయతీ భవనాలు, చెక్ డ్యామ్‌లు, మినీ బ్రిడ్జీల పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని అన్నారు. భూభారతి ద్వారా త్వరలో భూ సమస్యలు తీరుతాయని, రేషన్ కార్డుల జారీ వేగవంతమైందని, ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన అందరికీ కట్టించి ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, సొసైటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సంతోష్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, గంగారెడ్డి, సుధాకర్, బైరయ్య, కర్నం మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రైతు మహోత్సవంలో పనిచేయని కూలర్లు

- ఆగ్రహం వ్యక్తం చేసిన బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ కళాశాలలో కొనసాగుతున్న రైతు మహోత్సవం కార్యక్రమంలో రైతులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టెంటులో కూలర్లు, ఏసీలు పనిచేయక రైతులు నానా ఇబ్బందులు పడ్డారు. మంగళవారం మధ్యాహ్నం రైతులంతా సభను విడిచివెళ్లారు. పీసీసీ చీఫ్ బొమ్మ మహేశ్ కుమార్, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి వేదికపైకి వచ్చారు. వేదిక కింద రైతులు లేకపోవడంతో సుదర్శన్‌రెడ్డి అధికారులపై మండిపడ్డారు. హాల్లో విపరీతమైన వేడి ఉండటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఏసీలు వేయాలని, కూలర్లు ఎందుకు పనిచేయడం లేదని ప్రశ్నించారు. సమ్మేళనం జరిగేవరకు ఏసీలు, కూలర్లు పనిచేసేలా చూడాలని వ్యవసాయ అధికారులను సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. చివరిరోజు రైతులు పెద్దసంఖ్యలో హాజరయ్యేలా చూడాలని సూచించారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి



నడిపల్లిలో మాట్లాడుతున్న డీఎల్‌పీవో శ్రీనివాస్

డిచ్‌పల్లి: వేసవి ఎండలు పెరిగిన దృష్ట్యా మండలంలోని అన్ని గ్రామాల్లో తాగు నీటి సమస్య తలెత్తకుండా పంచాయతీ కార్యదర్శులు తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ డీఎల్‌పీవో శ్రీనివాస్ సూచించారు. మంగళవారం డిచ్‌పల్లి మండలంలోని నడిపల్లి మేజర్ గ్రామ పంచాయతీని పరిశీలించారు. సిబ్బంది హాజరు రికార్డులను పరిశీలించారు. పన్నుల వసూళ్లపై దృష్టిసారించాలన్నారు. పంచాయతీ కార్యదర్శి కె రాధిక, జూనియర్ అసిస్టెంట్ రజత్‌కుమార్, బిల్ కలెక్టర్ రాము, సంతోష్, సిబ్బంది నర్సయ్య, బాబా తదితరులు ఉన్నారు.



దుబ్బాకలో నర్సరీ పరిశీలిస్తున్న డీపీవో

నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి

ధర్పల్లి: గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని డీపీవో శ్రీనివాసరావు ఆదేశించారు. మండలంలోని దుబ్బాకలో మంగళవారం ఆయన పర్యటించారు. గ్రామంలోని వైకుంఠధామం, నర్సరీని పరిశీలించారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఎంపీడీవో బాలకృష్ణ, ఎంపీవో రాజేశ్, జీపీ కార్యదర్శి సాయికుమార్ తదితరులు ఉన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	97,400	వెండి(కిలో)	1,02,000
22 క్యారెట్స్	89,910	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	16	గాజరుగడ్డ	40	80
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	50	80	దోసకాయ	25	50
దొండకాయ	25	50	ఆలుగడ్డ	25	50
బీర్నిసుకాయ	100	150	గోబిగడ్డ	10	20
కాకరకాయ	50	90	గోబిపువ్వు	25	50
వంకాయ	20	40	బీట్‌రూట్	20	40
పాలకూర	20	40	కరివేపాకు	70	120
మెంతికూర	60	90	చామగడ్డ	50	75
కొత్తిమీర	30	60	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	50	80	మామిడికాయ	20	40

-సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1 ఓదెల-2(తెలుగు)-10.40, 1.30, 4.30, 7.20, 10.20
- స్క్రీన్-2 గుడ్ బ్యాడ్ అగ్లీ(తెలుగు)-11.00, 10.40
- ఒక్కడు(తెలుగు)-1.40, 7.40
- స్క్రీన్-3 అర్జున్ సన్‌ఆఫ్ వైజయంతి(తెలుగు)-11.00, 1.35, 4.30, 7.25, 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 అర్జున్ సన్‌ఆఫ్ వైజయంతి(తెలుగు)-10.00, 1.00, 4.00, 7.00, 10.00
- స్క్రీన్-2 ఓదెల-2(తెలుగు)-10.00, 1.05, 4.10, 7.15, 10.20
- స్క్రీన్-3 పాడింగ్టన్ (హిందీ)-11.05
- జాట్(హిందీ)-1.30
- సిన్నర్స్(ఇంగ్లీష్)-4.40, 7.40, 10.40
- స్క్రీన్ -4 డియర్ ఉమ(తెలుగు)-11.00
- ది చూసన్ లాస్ట్ సూపర్(ఇంగ్లీష్)-2.10
- జాక్(తెలుగు)-4.45- పాడింగ్టన్ (ఇంగ్లీష్)-7.40
- మధురం(తెలుగు)-10.05

లలితామహల్ కోర్ట్ (తెలుగు)

దేవి అర్జున్ సన్‌ఆఫ్ వైజయంతి (తెలుగు)

నటరాజ్ జాట్(హిందీ), **విజయ్** మ్యాడ్ స్క్వేర్